# ముస్లిం స్మశాన వాటికలో అక్రమ కబ్జా దుకాణాలు తొలగించాలి

మద్నూర్ / సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):
మద్నూర్ మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఎదురుగా ఉన్న మైనారిటీ (ముస్లిం) స్మశాన వాటిక, ఈద్గా స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి స్థలాన్ని పరిరక్షించాలని ముస్లిం సోదరులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ ముజీబ్‌ను కలిసి మస్జీద్ కమిటీ సభ్యులు, ముస్లిం మైనారిటీ ప్రజలు వినతిపత్రం సమర్పించారు.వారి వివరాల ప్రకారం.. మద్నూర్ కేంద్రంలోని సర్వే నంబర్ 581లో 0.37 గుంటల స్మశాన వాటిక, ఈద్గా స్థలం ఉన్నట్లు తెలిపారు. రహదారి వైపు ఉన్న ఈ స్థలంలో సుమారు 20 మంది దుకాణాలు ఏర్పాటు చేసి స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. కొందరు కబ్జాదారులు నిర్మించుకున్న షెడ్లను ఇతరులకు అద్దెకు ఇచ్చి నెలనెలా వేలాది రూపాయలు ఆర్జిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### గతంలో పలుమార్లు

తహసీల్దార్ కార్యాలయానికి వినతిపత్రాలు అందించినప్పటికీ ఇప్పటివరకు కబ్జాదారులకు నోటీసులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ముస్లిం సోదరులు తెలిపారు. గతంలో వక్ఫ్ బోర్డు సర్వేయర్, తహసీల్ కార్యాలయ సర్వేయర్లు సంయుక్తంగా స్థలాన్ని సర్వే చేసినట్లు వారు పేర్కొన్నారు.స్మశాన వాటిక, ఈద్గా స్థలంలో అక్రమ నిర్మాణాలు, దుకాణాలు ఏర్పాటు చేసిన వారిపై జిల్లా కలెక్టర్ కార్యాలయం, బాన్సువాడ డివిజన్ అధికారుల దృష్టికి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సర్వే నంబర్ 581లోని ప్రభుత్వ/స్మశాన వాటిక స్థల హద్దులను అధికారులు పరిశీలించి, ఆక్రమణలకు పాల్పడిన వారికి నోటీసులు జారీ చేసి అక్రమ దుకాణాలను తొలగించాలని కోరారు.



### స్థలాన్ని కాపాడాలి

మైనారిటీ స్మశాన వాటిక, ఈద్గా స్థలం భవిష్యత్తులో మరింత ఆక్రమణకు గురికాకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ముస్లిం సోదరులు విజ్ఞప్తి చేశారు. స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ధారించి, అక్రమ నిర్మాణాలను తొలగించి స్మశాన వాటిక స్థలాన్ని పరిరక్షించాలని కోరారు.అక్రమ దుకాణాలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోతే తహసీల్ కార్యాలయం ఆవరణలో నిరాహార దీక్ష చేపట్టి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని జామా మస్జీద్ కమిటీ సభ్యులు, ముస్లిం మైనారిటీ ప్రజలు తెలిపారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



మద్నూర్ / సెప్టెంబర్ 21 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )
మద్నూర్ మండల కేంద్రంలో నిర్వహించునటువంటి ప్రజా వాణి లో హండే కేలూరు మాజీ సర్పంచ్ నీలావాతి హన్మాండ్లు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. మాజీ సర్పంచ్ నీలావాతి మాట్లాడుతూ సర్పంచ్ అయ్యాక గ్రామ అభివృద్ధి పర్చి హండే కేలూరు ఆదర్శంగా ఏర్పడే విధంగా కృషి చేయడం జరిగింది.గ్రామ అభివృద్ధి కోసం నా పుస్టెల తాడు మరింత బంగారం కోదువా పెట్టి బయట నుండి అప్పులు చేసి అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. గత 4 సంవత్సరాలనుండి బిల్లులు అందక అటు వడ్డీలు విపరీతంగా పెరగటం తో మానసికంగా కుంగి పోవడం తో పాటు సమాజం లో తిరగ లేకపోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి ప్రజా పాలన ప్రభుత్వం తక్షణమే మా పెండింగ్ ఉన్నటువంటి బిల్లులు విడుదల చేసి మాజీ సర్పంచులను ఆదుకోవాలని కోరారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన బాచవార్ సురక్షకు సంగమేశ్వర్ సన్మానం



మద్నూర్ / సెప్టెంబర్ 21 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):
డోంగ్లీ మండలం మధన్ హిప్పరగా గ్రామానికి చెందిన బాచవార్ సురక్ష సుభాష్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన సందర్భంగా మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా సంగమేశ్వర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత చదువులపై దృష్టి సారించి, నీట్ వంటి పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి వైద్య విద్యలో సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. సురక్ష పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం గ్రామానికి, తల్లిదండ్రులకు గర్వకారణమని పేర్కొన్నారు.వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి భవిష్యత్తులో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంగమేశ్వర్ ఆకాంక్షించారు. అనంతరం బాచవార్ సుభాష్‌ను కూడా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ అశోక్ పటేల్, సాయిలు (మొఘ) తదితరులు పాల్గొన్నారు.

## వంటగది పూర్తయిన.. ఏళ్లుగా బిల్లు మాత్రం పెండింగ్..

- బిల్లు ఎప్పుడొస్తుందో?
- గిన్నారపు కుమారస్వామి
- ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతి...




హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబరు 21/అక్షరం న్యూస్:-
మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా వంగర గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో నిర్మించిన వంటగది పనులకు సంబంధించిన బిల్లు ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ గిన్నారపు కుమారస్వామి కోరారు. ఈ మేరకు సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.వంగర గ్రామానికి చెందిన తాను ఎంపీపీఎస్ పాఠశాలలో వంటగది నిర్మాణ పనులను కాంట్రాక్టు తీసుకుని నిర్ణీత పనులను పూర్తి చేసినట్లు కుమారస్వామి తెలిపారు. పనులు పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు తనకు రావాల్సిన బిల్లు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తాను నిర్మించిన వంటగదిలో పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజూ వంట కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నిర్మాణ పనుల కోసం ఖర్చు చేసిన మొత్తానికి సంబంధించిన బిల్లు అందకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని పేర్కొన్నారు. బిల్లు చెల్లించాలని సంబంధిత అధికారులను పలుమార్లు కోరినా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు.అధికారులు స్పందించి పెండింగ్ బిల్లును పరిశీలించి. నిబంధనల మేరకు తనకు రావాల్సిన మొత్తాన్ని త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కుమారస్వామి కోరారు.

## వినాయక నిమజ్జనానికి పటిష్టమైన ముందస్తు చర్యలు

- నిమర్జన వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి..
- అధికారులందరూ భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలి..
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 21 / అక్షరం న్యూస్ -:
గణేష్ నవరాత్రుల సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద ముందస్తుగా వినాయక నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్, కమిషనర్ మరియు పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని పలు వినాయక మండపాలను ప్రభుత్వ విప్ విజయరమణరావు స్థానిక నాయకులతో కలిసి సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణరావు మాట్లాడుతూ. గణేష్ నవరాత్రుల సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద వినాయక నిమర్జనాన్ని భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులకు అధికారులు అందుబాటులో ఉంటూ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, పోలీస్ సిబ్బందులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ గృహ రుణాలు

- ఇళ్ల నిర్మాణం,మరమ్మతులకు తక్కువ వడ్డీకే బ్యాంక్ రుణాలు.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 21 / అక్షరం న్యూస్ -:
ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక గృహ రుణ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. రీజినల్ హెడ్ కె. నటరాజ్ సూచనల మేరకు పెద్దపల్లి జెండా రోడ్డులోని బ్యాంకు శాఖలో ఈ పథకంపై ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రిటైల్ లోన్ విభాగం అధిపతి సంతోష్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో గృహ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్త ఇంటి నిర్మాణంతో పాటు ఇళ్ల మరమ్మతులు,పునరుద్ధరణ పనులకు కూడా ఈ రుణ సదుపాయం వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్నవారు జన్-సమర్థ్ అంతర్జాల వేదిక ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పూర్తి వివరాలు,అర్హతల కోసం సమీపంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను గానీ, రిటైల్ లోన్ విభాగాన్ని గానీ సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ వైకుంఠ రావు, బ్యాంకు సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తీరొక్క ప్రసాదాలతో మట్టి గణపతికి అనంతమైన పూజలు

- ఒక్కో ఇంటి నుంచి ఒక్కో నైవేద్యం.
- ఐక్యత చాటిన పెద్దమ్మనగర్ భక్తులు.
- గణపతి వద్ద అన్నప్రసాదం కుంకుమ పూజ కార్యక్రమం.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 21 / అక్షరం న్యూస్ -:
ఒక్కో ఇంటి నుంచి ఒక్కో ప్రసాదం అందరి మనసుల్లో ఒక్కటే భక్తి భావం తీరొక్క రకాల నైవేద్యాలతో లంబోదరుడికి భక్తులు సమర్పించిన కానుక పెద్దమ్మనగర్ లో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని 17 వ వార్డు పెద్దమ్మనగర్ మట్టి గణపతి వద్ద భక్తిశ్రద్ధలతో రాక రకాల ప్రసాదాలను సిద్ధం చేసి విఘ్నేశ్వరుడికి నైవేద్యంగా సమర్పించారు. ఒక్కో ఇంటి నుంచి ఒక్కో రకమైన తీపి పదార్థం, పిండి వంటకం, పండ్లు తీసుకొచ్చి గణనాథుడి సన్నిధిలో అందంగా అలంకరించారు. వివిధ రకాల ప్రసాదాలతో కొలువుదీరిన నైవేద్య దృశ్యం భక్తులను ఆకట్టుకుంది. భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన ఈ సమర్పణలో ప్రజలంతా కుటుంబ సభ్యుల్లా కలిసి పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నూటొక్క నైవేద్యాల మధ్య కొలువుదీరిన గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాలకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సకల శుభాలు ప్రసాదించాలని భక్తులు ప్రార్థించారు. గణనాథుడి సన్నిధిలో నైవేద్యాల సమర్పణతో అంతా భక్తిమయంగా మారింది. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చిన్నారులు, పెద్దలు , మహిళలు, యువత, చిన్నారులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని లంబోదరుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాలు ప్రసాదాలతో గణనాథుడికి సమర్పించిన ఈ భక్తి నైవేద్యం ఐక్యతకు భక్తికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా గణపతి వద్ద అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దమ్మనగర్ మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో వినాయకులను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -21(అక్షరం న్యూస్ )
మహా వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ముస్తాబాద్ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలనుకాంగ్రెస్ నాయకులు,కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమెని చక్రధర్ రెడ్డి సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి--సమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. ఆయా మంటపాల యూత్ సభ్యులు శాలువ తో సన్మానించారు.

## పోషకాహారంతోనే చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదల

• డా. రెహమాన్



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబరు 21/ అక్షరం న్యూస్:-

చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని వంగర ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. రెహమాన్ అన్నారు. భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషణ్ మాసం సందర్భంగా చిన్నారులకు పోషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, తల్లులకు సమతుల్య ఆహారం, పోషక విలువలు కలిగిన ఆహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డా. రెహమాన్ మాట్లాడుతూ చిన్నారులకు ప్రతిరోజూ వారి వయస్సుకు అనుగుణంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, పాలు, గుడ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను పిల్లల రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై తల్లులకు అవగాహన కల్పించారు. చిన్నారుల బరువు, ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ. అవసరమైన సూచనలు అందించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిరుమల, ఐసీడీఎస్ సూపర్వైజర్ పారిజాతం, వైద్యాధికారులు డా. రెహమాన్, డా. రూబీన, అంగన్వాడీ టీచర్లు అంబాల దేవేంద్ర, వంగ జమున, కార్యదర్శి సుజాత, ఏఎన్ఎం నిషా బేగం, ఆయాలు సంపూర్ణ, స్వరూప, ఆశ కార్యకర్త మేనక, పార్నందుల కల్పన, మల్లీశ్వరి, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి 108 రకాల నైవేద్యం సమర్పించిన ఆర్య వైశ్య మహిళలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -21(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రం లోని శివ కేశవ ఆలయం లో ఆర్య వైశ్య సంఘము ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి వద్ద సోమవారం గణనాథుడికి 108 రకాల నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. పులిహోర, పాయసం, లడ్డూలు, మోదకాలు, పండ్లు, అన్న ప్రసాదాలతో సహా 108 రకాల వంటకాలతో బొజ్జ గణపయ్యకు భక్తులు నైవేద్యం పెట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు..విఘ్నేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన 108 ప్రసాదాలను భక్తి శ్రద్ధలతో, నియమ నిష్ఠలతో మహిళా భక్తులు సమర్పించారు స్థానిక ఎస్ ఐ జ్యోతి గణనాథుని దర్శించుకున్నారు మహిళా సభ్యులు శాలువా తో సత్కారించి మెమెంటో అందచేశారు . అధిక సంఖ్యలో మహిళా భక్తులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అందర్నీ చల్లగా చూడు తండ్రి అంటూ విఘ్నేశ్వరుని భక్తులు వేడుకున్నారు. అర్చక స్వాములు ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలను అందించారు

## ముస్తాబాద్ లో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -21(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రంలో సోమవారం పద్మశాలి సంఘం అధ్యక్షుడు తడుక బాలకిషన్ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించారు. ఆయన పేద ప్రజలకు, తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను గుర్తు చేశారు.స్వాతంత్ర్య ఉద్యమం నుంచి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు.. ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్ర మరువలేనిదన్నారు.. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గౌడ కృష్ణారి, బిట్ల దేవానందం, సత్యనారాయణ, వంశీ, ఆంజనేయులు, మల్లేశం, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# డీజే వద్దు బాజానే ముద్దు..ఏసీపీ గజ్జి కృష్ణ




పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 21 / అక్షరం న్యూస్ -:

వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పెద్దపల్లి రూరల్ పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 23న రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో గణపతి నిమజ్జనం నిర్వహించాలని అధికారులు సూచించారు. ఈ మేరకు సోమవారం రంగంపల్లి సాయిరాం ఫంక్షన్ హాల్‌లో వివిధ గ్రామాల గణపతి మండపాల నిర్వాహకులతో రూరల్ పోలీసులు సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఏసీపీ గజ్జి కృష్ణ, తహసీల్దార్ రాజయ్య, సీఐ ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ డీజే వద్దు. బాజానే ముద్దు అంటూ నిమజ్జన వేడుకల్లో శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండాలని సూచించారు. 23న మధ్యాహ్నం నుంచే గణపతులను నిమజ్జనానికి తరలించాలని, నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, 23వ తేదీన అన్ని మండపాల నిర్వాహకులు సమన్వయంతో గణపతులను నిమజ్జనానికి తరలించాలని సూచించారు. పోలీసుల సూచనలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటిస్తూ సహకరించాలని కోరారు. తహసీల్దార్ రాజయ్య మాట్లాడుతూ, డీజేలకు ఎలాంటి అనుమతి ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహించాలని సూచించారు. రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, గణపతి మండపాల నిర్వాహకులు పోలీసు, రెవెన్యూ అధికారులకు సహకరించి నిమజ్జన వేడుకలను విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రూరల్ ఎస్సై నాయిని మధుకర్, ఎస్సై శ్వేత, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని36 డివిజన్ గాంధీ నగర్ లో సోమవారం అంబేద్కర్ అభివృద్ధి కమిటీ వినాయక మండపంలో గణపతి పూజల అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు హరీష్ రెడ్డి,హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకుడు సిహెచ్ ఉపేందర్,గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ శైలజ, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక విగ్రహ దాత పిట్టల దేవేందర్ ప్రేమలత.ఇంకా ఈ కార్యక్రమంలో 36 డివిజన్ పెద్దలు నెరువట్ల రాయమల్లు ,కొంకటి లక్ష్మణ్, అల్లకొండ రాజయ్య ,మైసమ్మ మొగిలి ,శంకర్ , గాంధీనగర్ యువజన నాయకులు ,కల్వల శ్రీనివాస్ కొంకటి వెంకటేష్ కాల్వల శ్రీకాంత్ , శనగారపు వెంకటేష్ ,పిట్టల రమేష్ ,కొంకటి పూలే బాబు , కొండ సురేష్, బురిగి వంశీకృష్ణ ,కిషన్, మహిళలు పెద్ద ఎత్తున సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నలుగురి అరెస్ట్...!



హనుమకొండ, ధర్మసాగర్, సెప్టెంబర్ 21, అక్షరం న్యూస్

వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూరావత్ లక్ష్మణ్ నాయక్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కల సాయిపేట గ్రామ శివారులో సెప్టెంబర్ 17న తేదీన ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు.రాజకీయ ఎదుగుదల, పార్టీ పదవులు, ఎస్సీ, ఎస్టీ కేసుల విషయమై లక్ష్మణ్ నాయక్‌పై పగ పెంచుకున్న ప్రధాన నిందితుడు ఎండీ. సద్దాం హుస్సేన్(36) మరో ముగ్గురితో కలిసి హత్యాయత్నానికి పథకం వేసినట్లు తెలిపారు. పథకంలో భాగంగా బైరి అనిల్(36), అందె కృపాసాగర్(27), కురసపల్లి హరీష్‌లు(22) కలిసి లక్ష్మణ్ నాయక్‌పై దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. హనుమకొండ నుంచి ద్విచక్ర వాహనంపై వేలేరుకు వెళ్తున్న లక్ష్మణ్ నాయక్‌ను సాయిపేట గ్రామ శివారులో నిందితులు కాపుకాచి వెంబడించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం వెనుక నుంచి తలపై ఇనుప రాడ్డుతో దాడి చేయడంతో ఆయన తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు.బాధితుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో బి ఎన్ ఎస్ సెక్షన్ 109 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అనుముల శ్రీనివాస్ హెచ్చరించారు.

## షాదీఖానా స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలి



మద్నూర్ / సెప్టెంబర్ 20 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండల కేంద్రంలో షాదీఖానా నిర్మాణం కోసం కేటాయించిన 16 గుంటల స్థలం కబ్జాకు గురికాకుండా పక్కా హద్దులు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని ముస్లిం సోదరులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.షాదీఖానా కోసం కేటాయించిన స్థలానికి ఇప్పటివరకు స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయకపోవడంతో భవిష్యత్తులో స్థలం ఆక్రమణకు గురయ్యే అవకాశం ఉందని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కేటాయించిన 16 గుంటల స్థలాన్ని అధికారికంగా సర్వే చేసి, హద్దులను నిర్ధారించి, సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రజలకు ఉపయోగపడే షాదీఖానా కోసం కేటాయించిన స్థలం భద్రంగా ఉండేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ముస్లిం సోదరులు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజా వాణి ఫిర్యాదులో మద్నూర్ జామ మస్జిద్ కమిటీ సదర్ ఏజాస్ ఖాన్, ఆహేమద్ పటేల్, బషీర్, రైస్ ఖాన్, ఆహేమద్ ఖాన్, ఆఫ్సర్ పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి ప్రజావాణిలో 3 దరఖాస్తుల స్వీకరణ

• **ఆర్ డి ఓ: ఆర్ ప్రభాకర్.**



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 21/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డిఓ ఆర్. ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ స్థా యి ప్రజావాణిలో ప్రజల నుంచి మూడు దరఖాస్తులు స్వీకరించారు. డివిజన్ స్థాయిలోనే ప్రజల సమస్యల ద రఖాస్తులను అధికారులు స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల ద్వారా సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసు కుంటామని ఆర్డిఓ ఆర్ ప్రభాకర్ తెలిపారు. మొత్తం3 ఫి ర్యాదులు అందగా పంచాయతీరాజ్ శాఖకు సంబంధిం చినది 0శ్రీ, రెవెన్యూ శాఖకు సంబంధించినది 01,మునిసి పల్ శాఖకు సంబంధించిన ఒక ఫిర్యాదు అందినట్లు తె లిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట తెగుళ్లను ముందుగానే గుర్తించి అరికట్టాలి.....



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సీజన్లో వరి పంటకు వచ్చే వివిధ రకాల తెగుళ్లు పురుగుల సమస్యను ముందుగానే గుర్తించి అరికడితే పంట దిగుబడి పెరుగుతుందని పెద్దపెల్లి జిల్లా వ్యవసాయ సహాయసంచకులు ఎంవీ శ్రీరామ్ తెలిపారు. సోమవారం రోజున రామగుండం మండల పరిధిలోనిజనగామ తో పాటు పలు గ్రామాలలో వ్యవసాయ శాఖ అద్వర్యం లో పోలం బడి కార్యక్రమశీ నిర్వాహిశీచటం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి వ్యవసాయ సహాయ సంచలకులు ఎం.శ్రీనాథ్, కే వి కే శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు వివరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు వరి పంట సాగులో రైతులు శాస్త్రియ,ఆధునిక యజమాన్య పద్దతులను పాటిశీచాలని సూచించారు. పంట సాగు సమయంలోథిసుకోవలసిన జాగ్రత్తలు, ఎరువుల వినియోగం, నీటి యజమాన్యశీ, తదితర అంశాలను రైతులకు వివరించారు.శాస్త్రవేత్తలు మాట్లాడుతు సిజన్లో వరి పంటకు వచేటి వివిధ రకాల తెగుళ్లు,పురుగు సమస్యలను ముందుగానే గుర్తించి, వాటి నివారణకు తగిన చర్యాలు చేపట్టలని సూచించారు. అలాగే పంటలో సమస్యలను తొలిదశ లోనే గుర్తిన్చటం ద్వారా దిగుబడిని పెంచుకోవడశీతో పాటు సాగు ఖర్చులను తగ్గిశీచుకోవాలని రైతులకు తెలిపారు ...పురుగుమందులను అవసరమైన మేరకె, సూచనల ప్రకారం వినియోగించాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమశీ లో జనగామ కార్పొరేటర్ తోకల శ్యామణి రమేష్ , కె వి క హెడ్ వెంకటరమేష్, వెంకన్న, పిల్లి కిరణ్, మండల వ్యవసాయ అధికారి కె. ప్రకాష్, ఏఈఓ యోజన, అభ్యుధయరైతులు,యువ రైతులు పాల్గొన్నారు

## ఎన్టిపిసి ఈడి సమంతకు కాంట్రాక్టర్ల సంఘం ఘనంగా సన్మానం



జ్యోతి నగర్ ఎన్డీబీసీ సెప్టెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్ట్ ఈ డి చందన్ కుమార్ సమంతకు టిటిఎస్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు, సోమవారం టిటి ఎస్ కాలనీ గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇ డి చందన్ కుమార్ సమంత జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు, ఈ సందర్భంగా ఈడి సి కె సమంత మాట్లాడుతూ 9 రోజులపాటు జరిగే గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు, అదేవిధంగా ఎన్ టి పి సి లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో కాంట్రాక్టర్లు కృషి ఎంతో ఉందని అన్నారు, ఇలాగే సంస్థ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య తో పాటు కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు ఏ రాజేశం, ఏ బి సి రెడ్డి, దాడి శ్రీనివాస్, సిరిగిరి నారాయణ, మధుకర్, పేరం రమేష్, వెంకట రెడ్డి, రాధాకృష్ణ ల తో పాటు స్థానిక కార్పొరేటర్ కొలని కవిత వెంకటరెడ్డి కమిటీ నాయకులు రమణారెడ్డి, హెచ్ఆర్ ఏజీఎం సాగర్ రంజన్ సాహు, ప్రవీణ్ కుమార్ తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు ప్రారంభం

- రూ.5 లక్షలతో నిర్మాణం.. ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి.



సంగారెడ్డి జిల్లా/ నారాయణఖేడ్/ సెప్టెంబర్ 21 / అక్షరంన్యూస్:నారాయణఖేడ్ మండలం లింగపూర్ గ్రా మపంచాయతీ పరిధిలోని చందాపూర్లో ఐదు లక్షల ఎమ్జిఎన్ ఈజిఎస్ నిధులతో నిర్మించిన నూతన సీసీ రో డ్డును నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కిప్రాధాన్యతఇస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో అంతర్గ త రహదారులు, మురుగు కాలువలు, తాగునీటి సౌక ర్యాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు.ప్రజా సమస్య ల పరిష్కారానికిఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ రుక్మిణి హను మండ్లు, పండరి రెడ్డి, కౌన్సిలర్ సుబుర్,నాగ్నాథ్ రెడ్డి, అ శోక్ రెడ్డి, రమేష్ రెడ్డి, వార్డు మెంబర్ నర్సింలు, పంచా యతీ కార్యదర్శి శంకర్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో హరితహారం మొక్కలు నాటిన విద్యార్థినులు





మద్నూర్ / సెప్టెంబర్ 21 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

పోచంపాడ్ కేంద్రంలోని బీసీ జనరల్ బాలికల గురుకుల పాఠశాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులతో మొక్కలు నాటించాడం జరిగిందని ప్రిన్సిపాల్ యం. చంద్ర శేఖర్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థినీ?యులకు చదువు తో పాటు వారికి మొక్కల పెంపుదల వలన కలుగే విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు . పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, వాటి సంరక్షణపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ప్రభాకర్ విద్యార్థినులతో మొక్కలు నాటించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని నిరంతరం సంరక్షించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.మొక్కలు పెంచడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడటంతో పాటు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన పరిస్థితులు లభిస్తాయని వివరించారు. విద్యార్థినులు తమ ఇళ్ల వద్ద, పాఠశాల పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని సూచించారు.హరితహారం వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై బాధ్యత, ప్రకృతిపై ప్రేమ పెంపొందుతుందని ఉపాధ్యాయుడు ప్రభాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు పాల్గొని మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ యం. చంద్ర శేఖర్, ఉపాధ్యాయుడు ప్రభాకర్, మేడం లు పాల్గొన్నారు.

### సిద్దార్థ పాఠశాల ముందు ప్రమాద కరంగా

## ప్రధాన రహదారి పక్కకి కొన్ని నెలలుగా మట్టి కుప్పలు





- కొన్ని నెలలుగా మట్టిని తీయకపోవటంతో ఆ మట్టి కుప్పలపై మొక్కలు పెరిగిన వైనం
- చోద్యం చూస్తున్న చొప్పదండి మున్సిపాలిటీ యంత్రాంగం
- అసలు మట్టి కుప్పలు మున్సిపల్ యంత్రాంగం కి కనబడట్లేదా అంటున్న వాహన దారులు
- రోడ్డు పక్కన వున్న మట్టి కుప్పలు మున్సిపల్ యంత్రాంగంకి కళ్ళు కనబడట్లేదా అంటున్న రోడ్డుపై వెళ్తున్న ప్రజలు
- సామాన్య ప్రజలపై తమ ప్రతాపం చూపించే మున్సిపల్ యంత్రాంగం కి ఈ మట్టి కుప్పలు కనబడట్లేదా
- ఇప్పటికే చొప్పదండి లో సెంట్రల్ లైటింగ్ విస్తరణలో భాగంగా
- రోడ్డు విస్తరణకు అడ్డుగా వున్న దళితుల,నిరుపేదల ఇండ్లు ఏమో కూల్చి వేసి బాగా బలిసిన వాళ్ళ ఇండ్లను వదిలి వేయటంతో విమర్శలుకు గురి అయినారు.
- మరి రోడ్లు భావనాల శాఖ అధికారులు ఏమి చేస్తున్నారు?

చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 21 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని సిద్దార్థ పాఠశాల ముందు ప్రధాన రహదారి పక్కకి కొన్ని నెలలుగా మట్టి కుప్పలు అలాగే వున్నాయి.కొన్ని నెలలుగా ఈ మట్టి కుప్పల మట్టిని తీయకపోవటంతో ఆ మట్టి కుప్పలపై మొక్కలు పెరిగిన వైనం రోడ్డు పక్కకు కనిపిస్తుంది.గత కొన్ని నెలల నుంచి చొప్పదండి నుండి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన సిద్దార్థ పాఠశాల ముందు ప్రధాన రహదారి పక్కన మట్టి కుప్పలు తీయకుండా రోడ్డు పై వెళ్లే ప్రయాణికులకు, ప్రజలకు ప్రమాద కరంగా ఉంటే చొప్పదండి మున్సిపాలిటీ యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తూ వుంది అసలు కొన్ని నెలలుగా రోడ్డు పక్కన వున్న ఈయొక్క మట్టి కుప్పలు మున్సిపల్ యంత్రాంగం కి కనబడట్లేదా అని రోడ్డుపై వెళ్తున్న వాహన దారులు అంటున్నారు. మున్సిపల్ యంత్రాంగంకి రోడ్డు పక్కన మట్టి కుప్పలు కళ్ళు కనబడట్లేదా అని రోడ్డుపై వెళ్తున్న ప్రజలు ఏద్దేవా చేస్తున్నారు.సామాన్య ప్రజలపై తమ ప్రతాపం చూపించే మున్సిపల్ యంత్రాంగం కి ప్రధాన రహదారి పక్కన సిద్దార్త పాఠశాల ముందు ప్రధాన రహదారి పక్కన ఈ మట్టి కుప్పలు కనబడట్లేదా అని మున్సిపల్ యంత్రాంగం పై వాహనదారులు, ప్రజలు విమర్శిస్తున్నారు.ఇలా కొన్ని నెలలుగా ప్రధాన రహదారి పక్కన మట్టి కుప్పలు ఉంటుంటే మరి రోడ్లు భావనాల శాఖ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఈయొక్క రహదారి చొప్పదండి నుండి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి కావటం, అలాగే నిత్యం మండలం లోని కొలిమికుంట, చాకుంట, రుక్మాపూర్, వివిధ గ్రామాల ప్రజలు నిత్యం చొప్పదండికి ఈ రహదారి గుండానే ముఖ్యంగా ఈ మట్టి కుప్పల పక్క నుంచే వస్తుంటారు. ముఖ్యం గా ద్విచక్ర వాహనదారులు ఈ మట్టి కుప్పల పక్క నుండి వస్తున్నప్పుడు రోడ్డు పక్కకు భారీ వాహనాలు వస్తే రోడ్డు పక్కకు వెళ్లేందుకు వీలు లేకుండా ఈ మట్టి కుప్పలు ఉండటం వలన ఆయొక్క వాహనాల కింద పడి ప్రమాదం కి గురి అయి చనిపోవటం గానీ, అంగవైకల్యం గానీ చెందే ప్రమాదం వుంది.

ఇప్పటికే చొప్పదండి లో సెంట్రల్ లైటింగ్ విస్తరణలో భాగంగా రోడ్డు విస్తరణకు అడ్డుగా వున్న నిరుపేద దళితుల ఇండ్లు ఏమో కూల్చి వేసి బాగా బలిసిన వాళ్ళ ఇండ్లను వదిలి వేయటంతో విమర్శలుకు గురి అయినారు. అలాగే రోడ్డు విస్తరణలో అక్కడక్కడా ఇంకా డ్రైనేజీల నిర్మాణం చేయకుండా ఉండటంతో ఇప్పటికీ చొప్పదండి పట్టణ ప్రజల ముందు దోషిగా అయినారు. అలాగే సెంట్రల్ లైంటింగ్ విస్తరణలో భాగంగా నిర్మించిన విద్యుత్ టవర్ ల నిర్మాణం లో కూడా వివక్షత పాటించారు.ఇప్పటికి అయినా సరే నిత్యం ఎన్నో వందల వాహనంలు వెళ్లే చొప్పదండి నుండి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి పై సిదార్త పాఠశాల ముందు వున్న మట్టి కుప్పలను తక్షణమే తొలగించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## సెప్సిస్ అంటే ఏమిటి.. ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. దీంతో ఏమవుతుంది..?

ఛాతీ ఇన్ఫెక్షన్, మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ లేదా కొన్ని రోజులుగా కొనసాగుతున్న జ్వరం వంటి సమస్యలు సాధారణంగా సరైన చికిత్సతో తగ్గిపోతాయి. అయితే కొన్ని సందర్భాల్లో ఇన్ఫెక్షన్‌కు శరీరం స్పందించే విధానం అదుపు తప్పి ఇతర అవయవాల పనితీరుపై ప్రభావం చూపుతుంది. ఈ పరిస్థితినే సెప్సిస్ అంటారు. ఇది ప్రాణాంతకంగా మారే అవకాశం ఉన్న అత్యవసర పరిస్థితి. ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తి చికిత్స తీసుకుంటున్నప్పటికీ పరిస్థితి మెరుగుపడకుండా మరింత క్షీణిస్తే, ఇన్ఫెక్షన్ తీవ్రత పెరిగిందా లేదా ఇతర సమస్యలు ఏర్పడ్డాయా అనే విషయాన్ని వైద్యులు మరోసారి పరిశీలించాల్సి ఉంటుంది. మొదట గుర్తించిన ఇన్ఫెక్షన్ నిజమైనదే అయినప్పటికీ, అది మొత్తం సమస్యకు కారణం కాదని నిపుణులు చెబుతున్నారు.

### ఎలాంటి లక్షణాలు ఉంటాయి..

సెప్సిస్ ప్రారంభ దశలో లక్షణాలు సాధారణ ఇన్ఫెక్షన్‌ల మాదిరిగానే కనిపిస్తాయి. అధిక జ్వరం లేదా శరీర ఉష్ణోగ్రత అసాధారణంగా తగ్గడం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస వేగం పెరగడం వంటి లక్షణాలు కనిపించే అవకాశం ఉంది. అలాగే అకస్మాత్తుగా గందరగోళానికి గురికావడం, ఎక్కువగా నిద్ర రావడం లేదా మెళకువగా ఉండడం కష్టంగా మారడం, చర్మం పాలిపోయినట్లు లేదా చల్లగా మారడం, కొన్ని గంటల వ్యవధిలో మూత్రం గణనీయంగా తగ్గిపోవడం, ఇన్ఫెక్షన్ తీవ్రతకు మించినట్లు అనిపించే తీవ్రమైన బలహీనత వంటి సంకేతాలను నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తిలో ఈ లక్షణాలు ఒకేసారి కనిపించినప్పుడు లేదా పరిస్థితి అకస్మాత్తుగా క్షీణించినప్పుడు అత్యవసర వైద్య సహాయం అవసరమవుతుంది.

ఎవరికి ఎక్కువ ప్రమాదం..



సెప్సిస్ వచ్చే ప్రమాదం అందరిలో ఒకేలా ఉండదు. నవజాత శిశువులు, వృద్ధులు, మధుమేహం లేదా మూత్రపిండాల వ్యాధి వంటి ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్ల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థను అణిచివేసే మందులు వాడుతున్నవారిలో కూడా ఇన్ఫెక్షన్ తీవ్రంగా మారే అవకాశం ఉంటుంది. డెంగ్యూ, స్క్రబ్ టైఫస్, లెప్టోస్పిరోసిస్ వంటి ఇన్ఫెక్షన్లు కూడా కొన్ని సందర్భాల్లో తీవ్రమైన అనారోగ్యానికి కారణం అవుతాయి. అయితే సెప్సిస్ ఒకే అవయవానికి లేదా ఒకే రకమైన ఇన్ఫెక్షన్‌కు పరిమితం కాదు. శరీరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పడే ఇన్ఫెక్షన్ల నుంచి ఇది అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది.

### ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త..

ఇన్ఫెక్షన్‌కు చికిత్స తీసుకుంటున్నప్పటికీ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గందరగోళం, అసాధారణంగా ఎక్కువ నిద్ర, తీవ్రమైన బలహీనత, రక్తపోటు తగ్గడం లేదా మూత్రం గణనీయంగా తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే పరిస్థితిని సాధారణ ఇన్ఫెక్షన్‌లో భాగంగా భావించకూడదు. సెప్సిస్‌ను ఇంట్లోనే నమ్మకంగా గుర్తించడం సాధ్యం కాదు. అందువల్ల అనుమానం ఉన్నప్పుడు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి. పరిస్థితిని బట్టి యాంటీబయాటిక్స్, శరీరంలో ద్రవాలు అందించడం, ఆక్సిజన్, నిరంతర పర్యవేక్షణ వంటి చికిత్సలు అవసరమవుతాయి. తీవ్రమైన సందర్భాల్లో అవయవాల పనితీరుకు మద్దతుగా అత్యవసర చికిత్స అవసరమవుతుంది. ముఖ్యంగా ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తి పరిస్థితి ఒక్కసారిగా క్షీణిస్తే ఆలస్యం చేయకుండా వైద్య సహాయం తీసుకోవడం కీలకమని నిపుణులు తెలియజేస్తున్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రోత్సవాలు



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 21: మండలంలో గణపతి నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో గణనాధునికి గరిక పూజ, లక్ష ఉండ్రాళ్ళ పూజ, గణపతి హోమాన్ని నిర్వహించారు, అదేవిధంగా మండలంలోని మాదారం గ్రామంలో సోమవారం మహిళలు వినాయకుడికి కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కూరెల్లి పెద్ద ఉపేందర్, గందె రాజలింగం ముప్పిడి సాంబ, ముప్పిడి మమత, ఉమ్మగోని సరిత, బాల్నే అనిత, ఉమ్మగోని లావణ్య, కవిత, లక్ష్మి, వరలక్ష్మి, రామక్క, యాట మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గణపతి నవరాత్రుల సందర్భంగా ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతం





భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఓదెల సెప్టెంబర్ 21 (అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు దంపతులచే సత్యనారాయణ వ్రతం, మహిళలచే సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆచరించారు అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రంగు రాజు గౌడ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు, మహిళలు,



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు

- ఆదర్శంగా నిలుస్తున్న కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్త.
- ఉప్పర సంఘానికి సౌండ్ సిస్టం అందజేత.
- 8వ వార్డు కౌన్సిలర్ కు అభినందనల వెల్లువ


కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 21/అక్షరంన్యూస్:

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినహామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్త ముందుకు సాగుతున్నారు. వార్డులో ప్రజలకు ఏ అవసరం వచ్చినా,తన వంతు సహాయం అందిస్తానని ఇచ్చిన మాటకు అనుగుణంగా, మాటకు కట్టుబడి నేనున్నానంటూ సేవా కార్యక్రమాల ను కొనసాగిస్తున్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి భావాన్ని పెంపొందించేందుకు ఉప్పర సంఘం ప్రతినిధులు సౌండ్ బాక్స్, యాంప్లిఫైయర్ అవసరమని కౌన్సిలర్‌ను కోరగా, వారి విజ్ఞప్తికి స్పందించిన సిద్ధి శ్రీధర్ వెంటనే స్పందించి వారికి సౌండ్ బాక్స్, యాంప్లిఫైయర్‌ను అందజేశారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడంతో పాటు యువత, కాలనీ ప్రజలు ఐక్యంగా కార్యక్రమాలను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా, సాధ్యమైనంత మేరకు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. వార్డులో ఆడపిల్ల పుట్టిన సందర్భం నుంచి వివాహం వరకు కుటుంబ సభ్యుడిగా వారికి అండగా నిలుస్తూ, తనవంతు సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. అవసరమైన కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తూ అన్నగా, కొడుకుగా తోడ్పాటును అందించడం అభినందనీయమని స్థానికులు అంటున్నారు.అదేవిధంగా వార్డులో ప్రమాదవశాత్తు ఏదైనా ఘటన జరిగినా వెంటనే స్పందిస్తూ, బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని



పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, తన పరిధిలో పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పండుగలు, సామాజిక కార్యక్రమాలకు సహకరిస్తూ వార్డులో అందరికీ అందుబాటు లో ఉండే ప్రజాప్రతినిధిగా సిద్ధి శ్రీధర్ కొనసాగుతున్నారని స్థానికులు అభినందిస్తున్నారు.

## అరిథ్మియా అంటే ఏమిటి.. దీనికి, గుండె కొట్టుకోవడానికి ఏమిటి సంబంధం..?



సాధారణంగా గుండె రోజుకు లక్ష సార్లకు పైగా కొట్టుకుంటూ శరీరంలోని ప్రతి భాగానికి రక్తాన్ని సమర్థవంతంగా సరఫరా చేస్తుంది. గుండె కొట్టుకునే లయలో మార్పులు వచ్చినప్పుడు దాన్ని అరిథ్మియా అంటారు. గుండె చాలా వేగంగా కొట్టుకోవడం, చాలా నెమ్మదిగా కొట్టుకోవడం లేదా క్రమం తప్పిన లయలో కొట్టుకోవడం దీని లక్షణాలుగా ఉంటాయి. ప్రతి అరిథ్మియా ప్రమాదకరమైనదే అని చెప్పలేం. కొన్ని సందర్భాల్లో ఎలాంటి హాని ఉండదు. అయితే కొన్ని రకాల అరిథ్మియాలు తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉండడంతో లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు.

### ఒక్కసారిగా పెరిగే గుండె వేగం..

గుండె కొట్టుకునే లయను నియంత్రించే విద్యుత్ వ్యవస్థలో సైనస్ నోడ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇక్కడ ఏర్పడే విద్యుత్ సంకేతాలు మొదట గుండె పై గదులకు, ఆ తర్వాత ఏవీ నోడ్ ద్వారా కింది గదులకు చేరుతాయి. ఈ సంకేతాల ఉత్పత్తిలో వేగం లేదా క్రమంలో మార్పు వచ్చినప్పుడు గుండె లయలో అసాధారణత ఏర్పడుతుంది. సుప్రావెంట్రిక్యులర్ టాకీకార్డియాలో గుండె వేగం ఒక్కసారిగా నిమిషానికి 150 నుంచి 180 లేదా అంతకంటే ఎక్కువకు పెరుగుతుంది. గుండె దడ, ఛాతి నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తల తిరగడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తరచూ వచ్చే సందర్భాల్లో పరిస్థితిని బట్టి ప్రత్యేక చికిత్స అవసరం అవుతుంది.

### రకాలేంటి..

ఏట్రియల్ ఫిబ్రిలేషన్, ఏట్రియల్ ఫ్లట్టర్ కూడా అరిథ్మియాలో ముఖ్యమైన రకాలు. ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌లో గుండె పై గదులు సక్రమంగా సంకోచించకుండా వణుకుతాయి. దీంతో గుండె కొట్టుకునే లయ క్రమం తప్పుతుంది. కొందరిలో గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తే, మరికొందరిలో ఎలాంటి లక్షణాలు లేకుండానే పరీక్షల్లో బయటపడుతుంది. ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌లో రక్తం గుండెలో నిలిచిపోయి గడ్డలు ఏర్పడే అవకాశం ఉంటుంది. ఆ గడ్డ రక్తప్రవాహం ద్వారా మెదడుకు చేరితే పక్షవాతం వచ్చే ప్రమాదం ఉండడంతో కొంతమందికి రక్తం గడ్డకట్టకుండా చేసే మందులు అవసరం అవుతాయి. అలాగే కొందరిలో గుండె అదనపు స్పందనలు, వెంట్రిక్యులర్ టాకీకార్డియా వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి.

### 60 కంటే తక్కువగా ఉంటే..

గుండె స్పందన నిమిషానికి 60 కంటే తక్కువగా ఉండడం ప్రతిసారీ అసాధారణం కాదు. శారీరక దారుఢ్యం ఉన్నవారిలో ఇది సహజంగానే ఉంటుంది. అయితే శరీరానికి అవసరమైనంత రక్తాన్ని సరఫరా చేయలేనంతగా గుండె స్పందన తగ్గితే అలసట, తల తిరగడం, స్పృహ కోల్పోవడం, వ్యాయామం చేయలేకపోవడం వంటి సమస్యలు వస్తాయి. అరిథ్మియా ఉన్నట్లు అనుమానం ఉంటే ముందుగా ఈసీజీ పరీక్ష చేయవచ్చు. లక్షణాలు ఎంత తరచూ వస్తున్నాయనే దాన్ని బట్టి హోల్టర్ లేదా ఈవెంట్ మానిటరింగ్, అవసరమైతే ఎకోకార్డియోగ్రఫీ వంటి పరీక్షలను సూచిస్తారు. అరిథ్మియా కనిపించినప్పుడు భయపడాల్సిన అవసరం లేకపోయినా, నిర్లక్ష్యం చేయకుండా కారణాన్ని గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం ముఖ్యమని నిపుణులు తెలియజేస్తున్నారు.


## దీర్ఘకాలిక నొప్పులు ఉన్నవారు తేలికపాటి

## వ్యాయామాలు అయినా చేయాలి.. ఎందుకంటే..?

దీర్ఘకాలిక నొప్పితో బాధపడేవారు కదలికలకు దూరంగా ఉండడం సహజం. నెలలు లేదా సంవత్సరాలుగా నొప్పి కొనసాగితే విశ్రాంతి తీసుకోవడమే మంచిదని అనిపిస్తుంది. అయితే శారీరక కదలికలు పూర్తిగా తగ్గిపోతే క్రమంగా కండరాల బలం తగ్గి శరీర సామర్థ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. మెట్లు ఎక్కడం, సరుకుల సంచులు మోయడం, కుర్చీలో నుంచి లేవడం వంటి సాధారణ పనులు కూడా కష్టంగా మారుతాయి. ఇలా నొప్పి కారణంగా కదలికలు తగ్గడం, దాంతో కండరాలు బలహీనపడడం, బలహీనత వల్ల కదలికలు మరింత కష్టంగా మారడం వంటి చక్రం ఏర్పడుతుంది. అందుకే సరైన పద్ధతిలో చేసే బలవర్ధక వ్యాయామాలు కొంతమంది దీర్ఘకాలిక నొప్పి బాధితులకు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

### వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా..

వెన్ను నొప్పి, మోకాళ్ల కీళ్ల సమస్యలు లేదా ఇతర కండరాలు, ఎముకలు, కీళ్లకు సంబంధించిన దీర్ఘకాలిక నొప్పి ఉన్నవారికి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా రూపొందించిన వ్యాయామ కార్యక్రమం శారీరక సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కండరాల బలం పెరగడం వల్ల కీళ్లు, వెన్నెముకకు మెరుగైన మద్దతు లభించడంతోపాటు సమతుల్యత, కదలికలపై నమ్మకం కూడా పెరుగుతుంది. అయితే నొప్పి ఉన్న ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన వ్యాయామం సరిపోదు. మందులు నొప్పి నియంత్రణలో సహాయపడినా, ఎక్కువకాలం కదలికలు లేకపోవడం వల్ల వచ్చే కండరాల బలహీనతను అవి మాత్రమే పరిష్కరించలేవు.



### వ్యాయామం తప్పుగా చేస్తే..

అయితే తప్పుగా చేసే బలవర్ధక వ్యాయామాలు నొప్పిని మరింత పెంచే అవకాశం ఉంటుంది. శరీరం తట్టుకోలేనంత బరువులు ఎత్తడం, తప్పు పద్ధతిలో వ్యాయామం చేయడం, తీవ్రతను ఒక్కసారిగా పెంచడం లేదా నొప్పి తీవ్రంగా ఉన్న సమయంలో వ్యాయామం చేయడం సమస్యలను పెంచుతాయి. అందుకే క్రమంగా తీవ్రతను పెంచడం చాలా ముఖ్యం. మొదట శరీరం తట్టుకోగలిగే స్థాయి నుంచి ప్రారంభించి, ఆ తర్వాత బరువు, పునరావృతాలు లేదా వ్యాయామ సమయాన్ని నెమ్మదిగా పెంచాలి. కొత్త వ్యాయామాల తర్వాత స్వల్పంగా కండరాల నొప్పి రావడం సాధారణమే. కానీ తీవ్రమైన లేదా నిరంతర నొప్పి, కొత్తగా నరాలకు సంబంధించిన లక్షణాలు లేదా అసలు సమస్య మరింత తీవ్రం కావడం వంటి సంకేతాలను నిర్లక్ష్యం చేయకూడదు.

### కదలికలను ఆపవద్దు..

దీర్ఘకాలిక నొప్పి ఉందని పూర్తిగా కదలికలను ఆపాల్సిన అవసరం లేదు. అదే సమయంలో నొప్పిని పట్టించుకోకుండా బలవంతంగా వ్యాయామం చేయడం కూడా సరైన విధానం కాదు. నొప్పికి కారణం, శారీరక సామర్థ్యం, ప్రస్తుతం ఉన్న పరిమితులను పరిగణనలోకి తీసుకుని వ్యాయామాలను ఎంచుకోవాలి. తీవ్రమైన, పెరుగుతున్న లేదా కారణం తెలియని నొప్పి ఉన్నవారు వ్యాయామాలు ప్రారంభించే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది. అవసరాన్ని బట్టి వైద్యుడు లేదా ఫిజియోథెరపిస్ట్ సరైన కదలికలు, ప్రారంభించాల్సిన స్థాయి, వ్యాయామ తీవ్రతను క్రమంగా ఎలా పెంచాలో సూచిస్తారు. సరైన పర్యవేక్షణతో చేసే బలవర్ధక వ్యాయామాలు కండరాల బలం, శారీరక పనితీరు, కదలికలపై నమ్మకాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# ‘ది పారడైజ్’కు సెన్సార్ షాక్..

## 21 కట్స్‌తో ‘ఏ’ సర్టిఫికెట్, ఫైనల్ రన్‌టైమ్ ఇదే..

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన అత్యంత ఆసక్తికరమైన చిత్రం ‘ది పారడైజ్’. ‘దసరా’ తర్వాత ఈ ఇద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రా అండ్ రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న వేళ సెన్సార్ ప్రక్రియకు సంబంధించిన తాజా సమాచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి ‘ఏ’ సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాకుండా సినిమాలోని పలు సన్నివేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మొత్తం 21 మార్పులు, కట్స్ సూచించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సినిమాలోని కొన్ని హింసాత్మక సన్నివేశాలు, తీవ్ర అభ్యంతరకరమైన పదజాలం, హీరో పాత్ర చేతిపై కనిపించే వివాదాస్పద టాటూపై సెన్సార్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. సెన్సార్ సూచనల మేరకు చిత్రబృందం కొన్ని హింసాత్మక సన్నివేశాలను కుదించడంతో పాటు, కొన్ని సంభాషణలను మ్యూట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే అవసరమైన హెచ్చరికలను కూడా సినిమాలో చేర్చినట్లు సమాచారం. ఈ మార్పుల అనంతరం ‘ది పారడైజ్’ తుది నిడివి 174 నిమిషాలుగా, అంటే 2 గంటల 54 నిమిషాలుగా ఖరారైంది. తొలుత ఈ సినిమా నిడివి 2 గంటల 49 నిమిషాలుగా ఉండేలా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రణాళిక రూపొందించారు. అయితే సెన్సార్ సూచించిన మార్పుల కారణంగా తుది నిడివిలో స్వల్ప మార్పు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.ఇక సెన్సార్ బోర్డు 21 కట్స్ సూచించినట్లు వస్తున్న వార్తలపై నాని అభిమానుల్లో చర్చ మొదలైంది. ‘దసరా’ తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి చేస్తున్న చిత్రం కావడంతో ‘ది పారడైజ్’పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా రా యాక్షన్, బలమైన కథాంశం, నాని పాత్ర ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయని చిత్రబృందం ఇప్పటికే చెప్పుకొచ్చింది.అణచివేతకు గురైన ఓ సమాజం తమ హక్కుల కోసం తిరుగుబాటు చేసే నేపథ్యంలో ఈ పీరియాడిక్ మాస్ డ్రామాను రూపొందించినట్లు సమాచారం. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. మరోవైపు ఎలాంటి అధికారిక ట్రైలర్ విడుదల చేయకుండానే టీజర్, పాటలతో సినిమాపై భారీ ఆసక్తిని పెంచడం ‘ది పారడైజ్’కు ప్రత్యేక ఆకర్షణగా మారింది. నాని కెరీర్‌లోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం సహా పలు భాషల్లో ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.




## ఆ సీక్రెట్ తెలిసిపోయింది.. బన్నీ, అట్లీ ‘రాకా’ టీం గిన్నీస్ వరల్డ్ రికార్డ్



ఐకాన్ స్టార్, అల్లు అర్జున్, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వస్తున్న చిత్రం రాకా .ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఇటీవలే అట్లీ టీం ’37’ నంబర్‌తో ఓ పోస్టర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నంబర్ వెనుకున్న సీక్రెట్ ఏంటనేది మాత్రం సస్పెన్స్‌లో పెట్టేసి ప్రేక్షకులు, అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచేశారు. ఇప్పుడు అట్లీ బర్త్ డే సందర్భంగా ఈ సీక్రెట్ ఏంటో క్లారిటీ ఇచ్చేశారు. రియల్ టైం మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని ఉపయోగించి 37 మందిని చిత్రీకరించి.. విజువల్ ఎఫెక్ట్స్‌లో చేసిన ఒక కొత్త ప్రయోగానికి రాకా బృందం గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించింది. గతంలో రియల్ టైంలో మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని ఉపయోగించి 19 మందిని చిత్రీకరించిన రికార్డు ఉండగా.. రాకా టీం తాజాగా 37మందితో ఆ రికార్డును అధిగమించింది. అల్లు అర్జున్, అట్లీ ఈ గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను అందుకుంది. భారతీయ సినిమా చరిత్రలో అరుదైన ఫీట్‌ను నమోదు చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది అట్లీ అండ్ బన్నీ టీం. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీలో దీపికా పదుకొనే, రష్మిక మందన్నా, మృణాళ్ ఠాకూర్, జాన్వీకపూర్‌తోపాటు పలువురు కీలక నటీనటులు మెస్మరైజ్ చేయబోతున్నారు. మొత్తానికి విడుదలకు ముందే గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ఎక్కి సినిమాపై అంచనాలను అమాంతం పెంచేస్తున్నాడు అట్లీ. మరి ఈసినిమా బాక్సాఫీస్ రికార్డు ఏ స్థాయిలో బద్దలు కొడుతుందనేది చూడాలి.


## కృతి శెట్టికి పుట్టినరోజు కానుక..

### ‘జనవరి 12 విడుదల’లో దీపుగా బేబమ్మ




కృతి శెట్టి పుట్టినరోజు సందర్భంగా ‘జనవరి 12 విడుదల’ చిత్రబృందం ఆమెకు ప్రత్యేక సర్‌ప్రైజ్ ఇచ్చింది. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సంక్రాంతి వినోదాత్మక చిత్రంలో కృతి శెట్టిని ‘దీపు’గా పరిచయం చేస్తూ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కృతి శెట్టి సంప్రదాయ హాఫ్ శారీలో కనిపించారు. ఊదా, గులాబీ రంగులతో కూడిన దుస్తుల్లో ఆమె ఎంతో అందంగా దర్శనమిచ్చారు. చారిత్రక కట్టడం బ్యాక్ గ్రౌండ్‌లో కనిపిస్తుండగా.. చిరునవ్వుతో కృతి శెట్టి ఇచ్చిన పోజ్ పోస్టర్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చింది. ఈ పోస్టర్ ద్వారా ఆమె పోషిస్తున్న పాత్ర చాలా సంప్రదాయబద్ధంగా ఉంటుందని క్లారిటీ వచ్చింది. ‘జనవరి 12 విడుదల’ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. విభిన్నమైన టైటిల్‌తో ఇప్పటికే ఈ సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ‘బావ బామ్మర్ది సౌజన్యంతో’ అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ కూడా సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇటీవల వెంకటేష్, కళ్యాణ్ రామ్‌లతో రూపొందించిన హాస్యభరితమైన వీడియో ద్వారా సినిమా టైటిల్‌ను ప్రకటించారు.ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కూడా సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటింగ్, ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటున్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ చిత్రాన్ని జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

## టొరంటో అవార్డు గెలుచుకున్న నాగాలాండ్ చిత్రం అంగ్




తేజ రియో మొదటిసారి రూపొందించిన ఫీచర్ ఫిల్మ్ అంగ్ (గూఅస్త్రష్ప). నాగాలాండ్ నేపథ్యంగా ఈ సినిమాను తీశారు. తొలి సినిమాతోనే అంతర్జాతీయ అవార్డు అందుకుని శభాష్ అనిపించుకుంటున్నారు తేజ రియో. ఈ సినిమా టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (౧×ఖీఖీ) ప్లాట్‌ఫామ్ అవార్డును గెలుచుకుంది. అంతేకాదు నేరుగా 2027 ఆస్కార్ బరిలో చోటు సంపాదించుకుంది. ఈ ఏడాది ప్లాట్‌ఫామ్ విభాగానికి ఎంపికైన ఏకైక భారతీయ సినిమాగా అంగ్ నిలవడం విశేషం. అయితే ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారతదేశం తరఫున ‘గోంధల్’ సినిమా ఎంపికయ్యింది. గోంధల్ చిత్ర దర్శకుడు సంతోష్ దావ్‌ఖర్ గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ దర్శకుడు అవార్డు అందుకున్నారు. కానీ అంగ్ సినిమా నేరుగా ఆస్కార్‌లో నిలిచింది. అంగ్ సినిమాను 1960ల నాటి నాగాలాండ్ నేపథ్యంతో తీశారు. భారత్–బర్మా సరిహద్దు సమీపంలోని మారుమూల గ్రామంలో ఈ కథ నడుస్తుంది. దీనిలో కోన్యాక్ (ఖశీఋఎని) తెగ నాయకుడు, చిన్నపిల్లవాడు అయిన అతని కుమారుడు చుట్టూ కథ సాగుతుంది. గ్రామంలో మొదలవుతున్న మార్పుల నేపథ్యంలో అవసరమైన వాటి కోసం విడిగా ఉండటం, ఇల్లును వదిలిపెట్టడం వంటి అంశాలపై తండ్రీకొడుకుల మధ్య సాగే భావోద్వేగం గుండెలకు హత్తుకుంటుందని డైరెక్టర్ తేజ రియో పేర్కొన్నారు. దీనిలో నాగా ఆదివాసీలనే నటులుగా తీసుకున్నామని, బాఫ్టా అవార్డు విజేత డగ్లస్ హెన్‌షాల్ కూడా తోడయ్యారని వెల్లడించారు. నేను పుట్టిన ప్రాంతం, నా ప్రజలు, సంస్కృతి పట్ల ఉన్న ప్రేమతోనే ఈ సినిమా తీశానని రియో అన్నారు. పురోగతి పేరుతో సంప్రదాయ జీవన విధానాలు ఎలా కనుమరుగవుతున్నాయో అంగ్ సినిమాలో చూపించామని వివరించారు.

ఈ ఏడాది ప్లాట్‌ఫామ్ విభాగంలో పన్నెండు చిత్రాలు పోటీపడ్డాయి. వాటిలో అంగ్ మాత్రమే ఏకైక భారతీయ సినిమా. ఈ సినిమాకు లభించిన అవార్డు కింద నగదు ఇరవై వేల కెనడియన్ డాలర్లు (జూుణ) సుమారు రూ. 13.86 లక్షలు లభించాయి. ఆస్కార్స్‌కు నేరుగా వెళ్లే మార్గాల్లో ఆరు ఫెస్టివల్ అవార్డుల్లో ప్లాట్‌ఫామ్ అవార్డు ఒకటని ౧×ఖీఖీ వర్గాలు వెల్లడించాయి. కాబట్టి అంగ్ సినిమా స్వదేశం నుంచి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరంలేదని తెలిపాయి.

## మైఖేల్ జాక్సన్, బ్రిట్నీ స్పియర్స్‌తో ప్లాన్ చేసిన శంకర్..

### తెరపైకి రాని ఆ రెండు కలయికలు!



సినీ పరిశ్రమలో విజయాలు, పరాజయాలు సహజమే. అయితే ఒక దర్శకుడు తన సినిమాల కోసం ఆలోచించే విధానం, ఊహించే స్థాయి, కథను తెరపై ఆవిష్కరించాలనుకునే తీరు.. అతడి దృష్టి ఎంత విస్తృతంగా ఉందో చెబుతాయి. అలాంటి దర్శకుల్లో శంకర్ ఒకరు. భారీ కథలు, అద్భుతమైన దృశ్యాలు, సరికొత్త ఆలోచనలకు పెట్టింది పేరైన శంకర్ గురించి తాజాగా సంగీత దర్శకుడు తమన్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. శంకర్ దర్శకత్వంలో వచ్చిన రెండు సినిమాల కోసం ప్రపంచ సంగీత రంగంలోని దిగ్గజాలతో భారీగా పని చేయాలనే ప్రణాళికలు ఉన్నాయని తమన్ వెల్లడించారు.శంకర్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన ‘ఎంథిరన్’ సినిమా అప్పట్లో భారతీయ చిత్ర పరిశ్రమలోనే ఒక సంచలనంగా నిలిచింది. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. అయితే ఈ చిత్రానికి సంబంధించి ఇంతవరకు పెద్దగా బయటకు రాని ఒక ఆసక్తికరమైన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ‘ఎంథిరన్’లోని ఓ పాట కోసం ప్రపంచ ప్రఖ్యాత పాప్ గాయకుడు మైఖేల్ జాక్సన్‌తో కలిసి పనిచేయాలని ఏఆర్ రెహమాన్ భావించారట. తమన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ‘ఎంథిరన్’ కోసం మైఖేల్ జాక్సన్‌తో ఒక ప్రత్యేక సహకారం గురించి చర్చలు జరిగాయి. 2009 మేలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళిక దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అభిమానులను కలిగిన మైఖేల్ జాక్సన్, భారతీయ సూపర్‌స్టార్ రజనీకాంత్ సినిమా కోసం పనిచేయడం జరిగి ఉంటే అది అంతర్జాతీయ స్థాయిలోనే ఒక ప్రత్యేక సంగీత కలయికగా నిలిచేది.

అయితే ఆ కలయిక కార్యరూపం దాల్చలేదు. 2009 జూన్‌లో మైఖేల్ జాక్సన్ అనూహ్యంగా కన్నుమూయడంతో ఈ ప్రాజెక్ట్ అక్కడితో ఆగిపోయింది. తమన్ చెప్పిన మరో ఆసక్తికరమైన విషయం రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన ‘గేమ్ ఛేంజర్’ సినిమాకు సంబంధించినది. శంకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి తమన్ సంగీతం అందించారు. సినిమాలోని ‘ధోప్’ పాటను అంతర్జాతీయ స్థాయిలో మరో విధంగా తీసుకెళ్లేందుకు చిత్ర బృందం ఒక భారీ ప్రణాళిక వేసిందట. ‘ధోప్’ పాటకు ఆంగ్ల వెర్షన్ రూపొందించి, దానిని అంతర్జాతీయంగా విడుదల చేయాలని భావించినట్లు తమన్ తెలిపారు. అంతేకాదు.. ఆ పాటకు బ్రిట్నీ స్పియర్స్‌ను ప్రత్యేక ఆకర్షణగా తీసుకురావాలనే ఆలోచన కూడా ఉందట. ప్రపంచ పాప్ సంగీతంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బ్రిట్నీ స్పియర్స్ ఈ పాటలో భాగమై ఉంటే ‘గేమ్ ఛేంజర్’కు అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రచారం లభించే అవకాశం ఉండేది.అయితే సినిమా నిర్మాణంలో చోటుచేసుకున్న ఆలస్యాలు, ఇతర షెడ్యూల్ సమస్యల కారణంగా ఈ ప్రణాళిక ముందుకు సాగలేదని తమన్ వెల్లడించారు.

## సుకుమార్ శిష్యులకు ‘ద్వితీయ విఘ్నం’ టెన్షన్..

### బుచ్చిబాబు తర్వాత శ్రీకాంత్ ఓదెల వంతు!

టాలీవుడ్‌లో దర్శకుడు సుకుమార్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఆయన వద్ద పనిచేసి దర్శకత్వంలోకి వచ్చిన పలువురు యువ దర్శకులు తమదైన శైలిలో సినిమాలు చేస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ముఖ్యంగా సహజత్వం, రా అండ్ రస్టిక్ కథనాలు, బలమైన భావోద్వేగాలతో సినిమాలను తెరకెక్కించడం సుకుమార్ శిష్యుల పనితీరులో కనిపించే అంశాలుగా మారాయి. అయితే తొలి సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న దర్శకులు రెండో సినిమాతో అదే స్థాయిలో మెప్పిస్తారా? అనే చర్చ ఎప్పటి నుంచో సినీ వర్గాల్లో ఉంది.ప్రస్తుతం ఈ చర్చ సుకుమార్ శిష్యులు బుచ్చిబాబు సానా, శ్రీకాంత్ ఓదెల చుట్టూ తిరుగుతోంది. తొలి సినిమాలతో మంచి విజయాలు అందుకున్న ఈ ఇద్దరు దర్శకులు తమ రెండో చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.బుచ్చిబాబు సానా ‘ఉప్పెన’ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకోవడంతో ఆయనకు టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ‘పెద్ది’ అనే భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కించే అవకాశం దక్కింది.భారీ అంచనాల మధ్య విడుదలైన ‘పెద్ది’లో రామ్ చరణ్ నటనకు ప్రశంసలు దక్కాయి. అయితే కథనం, కొన్ని పాత్రల రూపకల్పన, నాటకీయత విషయంలో దర్శకుడిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా హీరోయిన్ జాన్వీ కపూర్ పాత్ర విషయంలో సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరిగింది. ఈ అంశంపై బుచ్చిబాబు కూడా స్పందిస్తూ వివరణ ఇచ్చారు.అయితే బాక్సాఫీస్ పరంగా కూడా ‘పెద్ది’పై విడుదలకు ముందు ఉన్న భారీ అంచనాలకు అనుగుణంగా ఫలితం రాలేదనే చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో బుచ్చిబాబు రెండో సినిమాతో ఎదుర్కొన్న అనుభవాన్ని సినీ వర్గాలు ‘ద్వితీయ విఘ్నం’గా ప్రస్తావిస్తున్నాయి.ఇక ఇప్పుడు మరో సుకుమార్ శిష్యుడు శ్రీకాంత్ ఓదెల రెండో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ‘దసరా’తో దర్శకుడిగా పరిచయమైన శ్రీకాంత్ ఓదెల.. తొలి సినిమాతోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.



## ‘ఆదర్శ కుటుంబం’ నుంచి ‘నారాయణమ్మ’ ఫస్ట్ సింగిల్ అప్‌డేట్!

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘ఆదర్శ కుటుంబం’ సినిమా నుంచి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని మొదటి పాటైన ‘నారాయణమ్మ’ సాంగ్‌ను సెప్టెంబర్ 22న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ పాటపై ప్రేక్షకుల్లో మరియు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.కొత్త సినిమాలు చూడండి ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి, నివేతా థామస్, డింపుల్ హయతి తదితరులు నటిస్తున్నారు. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ మాస్ అండ్ ఎంటర్‌టైనింగ్ సాంగ్ ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల వుతోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.



# రజతారంభం.. షూటర్ ఇలవేనిల్ వలారివన్ డబుల్ ధమాకా

**○పతకం ఖాయం చేసిన ఎంఎంఏ ఫైటర్ సుచిక**
**○పసిడి పోరుకు మహిళల క్రికెట్ జట్టు**
**○టీమ్, వ్యక్తిగత ఈవెంట్లలో రజత గురి**

ఆసియా గేమ్స్‌లో భారత్‌కు అద్భుత ఆరంభం. పతక పోటీలు మొదలైన తొలి రోజే షూటర్లు రెండు రజతాలు అందుకోగా.. భారత మహిళల టీ20 క్రికెట్ జట్టు ఫైనల్ చేరి స్వర్ణానికి అడుగు దూరంలో నిలిచింది. మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌లో భారత ఫైటర్ సుచికా తరియాల్ సెమీఫైనల్ చేరి కాంస్యం ఖాయం చేసుకుంది. మరో అరంగేట్ర ఆట టెక్‌బాల్‌లో క్విమ్సి డిసౌజా నిరాశ పరిచినా.. హాకీ, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్‌లో భారత జట్లు పతకాల వేటను సానుకూల విజయాలతో ప్రారంభించాయి.




నగోయా (జపాన్) : భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత షూటర్లు ఆసియా గేమ్స్ పోటీల తొలి రోజే అదరగొట్టారు. స్టార్ షూటర్ ఇలవేనిల్ వలారివన్ ముందుండి నడిపించగా.. రెండు రజత పతకాలతో శుభారంభం చేశారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పోటీల్లో వ్యక్తిగత, టీమ్ ఈవెంట్లలో ఇలవేనిల్ డబుల్ ధమాకా మోగించింది. ఆదివారం జరిగిన వ్యక్తిగత విభాగం ఫైనల్లో తమిళనాడుకు చెందిన వలారివన్ 0.6 పాయింట్ల తేడాతో కొద్దిలో స్వర్ణం చేజార్చుకుంది. తను 252.4 పాయింట్లతో రెండో స్థానంలో నిలవగా.. ఆతిథ్య జపాన్‌కు చెందిన హినాటా తైచి 253.0 పాయింట్లతో ఆసియా గేమ్స్ రికార్డు నమోదు చేస్తూ స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. పారిస్ ఒలింపిక్స్ స్వర్ణ విజేత బాన్ హ్యో జిన్ (దక్షిణ కొరియా -- 230.4 పాయింట్లు) కాంస్యం గెలుచుకుంది. 2018, 2022 ఆసియాడ్, 2024 ఒలింపిక్స్‌లో నిరాశ పరిచిన ఇలవేనిల్‌కు మల్టీ స్పోర్టింగ్ ఈవెంట్లలో ఇదే తొలి వ్యక్తిగత పతకం కావడం విశేషం. హోరాహోరీగా సాగిన తుదిపోరులో అద్భుతంగా ఆడిన భారత షూటర్ 17వ షాట్ తర్వాత కొరియా షూటర్ బాన్ కంటే 1.4 పాయింట్ల ఆధిక్యంలో టాప్‌లోకి వచ్చి పసిడి పతకంపై ఆశలు రేపింది. చివరి రెండు షాట్లకు ముందు 0.3 పాయింట్స్ తేడాతో రెండో స్థానంలో నిలిచింది. కానీ, చివరి రెండు షాట్లలో జపాన్ షూటర్ వరుసగా 10.6, 10.2 స్కోర్లు రాబట్టగా.. భారత అమ్మాయి 10.4, 10.1 పాయింట్లు సాధించి రజతానికి పరిమితం అయింది. పతకం ఖాయమైన తర్వాత రిలాక్స్ అవ్వడంతో ప్రత్యర్థికి పుంజుకునే చాన్స్ ఇచ్చానని ఇలవేనిల్ చెప్పింది.

**టీమ్ ఈవెంట్‌లోనూ తడాఖా**

టీమ్ విభాగంలో ఇలవేనిల్, సోనమ్ ఉత్తమ్ మస్కార్, ఆసియాడ్ అరంగేట్ర షూటర్ విదార్స వినోద్‌తో కూడిన జట్టు 1898.0 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజతం అందుకుంది. చైనా జట్టు 1904.2 పాయింట్లతో స్వర్ణం నెగ్గగా, జపాన్ 1897.1 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. కేరళకు చెందిన 27 ఏండ్ల విదార్స రెండు నెలల క్రితమే 10మీ. ఎయిర్ రైఫిల్‌లో శిక్షణ ప్రారంభించినప్పటికీ భారత జట్టు పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించింది.

**మళ్లీ కాషాయ జెర్సీలతో...**

ఆసియాడ్ తొలి మ్యాచ్‌ల్లో భారత పురుషుల, మహిళల హాకీ జట్లు మళ్లీ కాషాయ రంగు జెర్సీలలో బరిలోకి దిగడం చర్చనీయాంశమైంది. గత నెల ప్రపంచకప్‌లో హాకీ జట్లు తొలిసారిగా కాషాయ రంగు జెర్సీలు ధరించడం వివాదానికి దారి తీయడంతో ఆసియాడ్‌లో సాంప్రదాయ నీలిరంగు జెర్సీలనే వాడతామని హాకీ ఇండియా (హెచ్ఐ) అధ్యక్షుడు దిలీప్ టిర్కీ స్పష్టం చేశాడు. కానీ, ఇండోనేషియా, ఉజ్బెకిస్థాన్‌పై మెన్, విమెన్స్ టీమ్స్ మళ్లీ ఆరెంజ్ జెర్సీల్లో దర్శనమిచ్చాయి. భారత్‌కు అసలు బ్లూ జెర్సీనే కేటాయించలేదని, కాషాయంతో పాటు వైల్-స్కై బ్లూ కలర్ జెర్సీలను టిర్కీనే స్వయంగా ఆమోదించారని హెచ్ఐ అంతర్గత వర్గాలు చెప్పడం కొసమెరుపు.

**హాకీ జట్ల గోల్స్ మోత..**

హాకీలో భారత పురుషుల, మహిళల జట్లు భారీ విజయాలతో గేమ్స్‌ను ఘనంగా ఆరంభించాయి. మెన్స్ కేటగిరీలో భారత్ 13-1తో ఇండోనేషియాను చిత్తు చేసింది. డిఫెండింగ్ చాంపియన్ వరుస గోల్స్‌తో ప్రత్యర్థిని బెంబేలెత్తించింది. దిల్‌ప్రీత్ (18, 19, 37, 49వ నిమిషాల్లో) నాలుగు ఫీల్డ్ గోల్స్‌తో రెచ్చిపోగా శీలానంద్ లక్రా (6, 35వ), సుఖ్‌జీత్ సింగ్ (38, 48వ) తలా రెండో గోల్స్ చేశారు. అభిషేక్ (12), రజిందర్ (19), మన్‌దీప్ (21), జుగరాజ్ (47)తో పాటు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (28) చెరో గోల్ కొట్టారు. అమ్మాయిల విభాగంలో భారత్ 19-0తో ఉజ్బెకిస్థాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. యువ స్ట్రైకర్ దీపికా సెహ్రావత్ ఏకంగా ఎనిమిది (8, 22, 25, 33, 36, 38, 41, 54వ నిమిషాల్లో) గోల్స్‌తో రెచ్చిపోయింది. మిడ్ ఫీల్డర్ ఇషికా (11, 42, 54) మూడు గోల్స్ కొట్టింది.

**ఫైటర్ సుచిక అదుర్స్**

ఆసియాడ్ అరంగేట్ర ఆటల్లో ఒకటైన మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌లో 36 ఏండ్ల సుచిక తరియాల్ మహిళల ట్రెడిషనల్ 60 కేజీ విభాగం సెమీఫైనల్ చేరి కనీసం కాంస్యం ఖాయం చేసుకుంది. క్వార్టర్ ఫైనల్లో భారత ఫైటర్ 2-0తో మంగోలియాకు చెందిన బైగల్మాను ఓడించి ముందంజ వేసింది. 12 ఏండ్ల వయస్సులో వీధి పోకిరీల వేధింపుల వల్ల కలిగిన మానసిక వేదన నుంచి బయటపడటానికి జూడో నేర్చుకొని అంతర్జాతీయ వేదికలపై పలు పతకాలు సాధించిన సుచిక 2024లో ఎంఎంఏ వైపు అడుగులు వేసి తక్కువ కాలంలోనే ఈ ఆటలో అద్భుతాలు చేస్తోంది. కాగా, పురుషుల ఎంఎంఏ ఫైటర్ వరుణ్ సన్యాల్ తనకు వసతి కేటాయించిన క్రూయిజ్ షిప్‌లో స్పృహ తప్పి పడిపోవడంతో వైద్యపరంగా అతడిని పోటీకి అనర్హుడిగా ప్రకటించారు. మరోవైపు స్విమ్మింగ్‌లో రిషబ్‌దాస్, ఉషులో సూరజ్ సింగ్ నిరాశపరిచారు.

### అప్పు తెచ్చుకున్న కిట్‌తో భాకర్

ఆసియా క్రీడల ప్రారంభ వేడుకలకు ముందు భారత పతకాధారి స్టార్ షూటర్ మను భాకర్ ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొంది. ఓపెనింగ్ సెర్మనీ కోసం భారత ఒలింపిక్ సంఘం ఇచ్చిన అధికారిక సంప్రదాయ దుస్తులు, బూట్ల కొలతలు ఆమెకు సరిపోలేదు. పరేడ్‌కు సమయం దగ్గరపడటంతో ఆమె ఆఖరి నిమిషంలో సహాయ సిబ్బందిలో ఓ సభ్యురాలి దుస్తులను అప్పుగా తీసుకుని వేడుకల్లో పాల్గొనాల్సి వచ్చింది. ఇప్పటికే భారత పురుషుల క్రికెట్ జట్టు ఆటగాళ్లకు జెర్సీల సైజులు సరిపోక సమస్యలు తలెత్తగా, పతాకధారి భాకర్‌కు కూడా సైజింగ్ లోపాల వల్ల ఇలాంటి పరిస్థితి రావడం కిట్ సప్లయర్లు, ఐఓఏ నిర్వహణ లోపాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోంది.




**క్వి.. డిసౌజా తృటిలో..**

టెక్‌బాల్‌లో చరిత్రాత్మక పతకం సాధించే దిశగా అడుగులు వేసిన భారత టెకర్ క్విమ్సి డిసౌజా రెండు ఈవెంట్లలో తృటిలో పతకాన్ని కోల్పోయింది. మహిళల సింగిల్స్ కాంస్య పోరులో ఆమె 0-2 (11-12, 11-12)తో జపాన్ ప్లేయర్ సకమొటొ చేతిలో పోరాడిఓడింది. ఆ మ్యాచ్ ముగిశాక ఐదు నిమిషాల్లోనే అనాస్ బేగ్‌తో జతకట్టి ఆడిన మిక్స్‌డ్ డబుల్స్‌లో 0-2 (9-12, 6-12)తో వియత్నాం ద్వయం హోవాంగ్ మిన్హ్-గియా ట్రిన్హ్ చేతిలో ఓటమిపాలై ఈ క్రీడల్లో తన ప్రయాణాన్ని ముగించింది.

**ప్యాడ్లర్లకు మిశ్రమ ఫలితాలు**

టేబుల్ టెన్నిస్ గ్రూప్ దశలో మహిళల జట్టు వరుస విజయాలతో క్వార్టర్స్ బెర్తును ఖాయం చేసుకోగా అబ్బాయిలు ఒకటి గెలిచి మరోదాంట్లో ఓడారు. గ్రూప్-ఎఫ్‌లో ఉన్న భారత విమెన్స్ టీమ్ మొదటి పోరులో 3-0తో ఇండోనేషియాను క్లీన్‌స్వీప్ చేసింది. తమ రెండో మ్యాచ్‌లో 3-2తో సింగపూర్‌ను ఓడించింది. రెండో పోరులో 1-2తో వెనుకబడ్డా రివర్స్ సింగిల్స్ మ్యాచుల్లో తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ, యశస్విని భారత్‌కు విజయాన్ని అంది ంచారు. పురుషుల జట్టు ఇండోనేషియాపై 3-0తో ఈజీగానే గెలిచినా తర్వాతి పోరులో 0-3తో ఇరాన్ చేతిలో ఓడింది.

**బ్యాడ్మింటన్‌లో క్వార్టర్స్‌కు..**

ఈసారి ఆసియాడ్‌లో పతకమే లక్ష్యంగా బరిలోకి దిగిన భారత మహిళల బ్యాడ్మింటన్ జట్టు తొలి పోరులో 3-0తో కజకిస్థాన్‌ను ఓడించి క్వార్టర్స్ చేరుకుంది. మొదట సింధు 21-7, 21-9తో కమిల స్మగులోవపై గెలువగా రెండో సింగిల్స్‌లో ఉన్నతి 21-7, 21-10తో అలిస్నాను ఓడించింది. మూడో మ్యాచ్‌లో తన్వి 21-5, 21-10తో దయానా నమెనోవను చిత్తుచేసింది. క్వార్టర్స్‌లో భారత్ కఠిన ప్రత్యర్థి జపాన్‌తో తలపడనుంది.

**13 ఏండ్ల చిన్నది.. స్వర్ణం నెగ్గింది**

ఇత కొలనులో చైనా యువ స్విమ్మర్ జిదీ ప్రకంపనలు

టోక్యో: తాజా ఎడిషన్ ఆసియా క్రీడల్లో బరిలోకి దిగిన అతి పిన్న క్రీడాకారిణిగా రికార్డు సృష్టించిన చైనా స్విమ్మర్, 13 ఏండ్ల యు జిదీ ఆటలోనూ అదరగొట్టింది. పోటీల తొలి రోజే సంచలన ప్రదర్శనతో రికార్డుల దుమ్ముదులిపింది. మహిళల 200 మీటర్ల బటర్‌ఫ్లై ఈవెంట్‌లో గేమ్స్ రికార్డు బ్రేక్ చేసి స్వర్ణం గెలుచుకుంది. వచ్చే నెలలో 14వ యేట అడుగుపెట్టనున్న ఈ బడి ఈడు బాలిక.. 2 నిమిషాల 05.08 సెకన్లలోనే లక్ష్యాన్ని పూర్తిచేసి గత ఎడిషన్ (హాంగ్జౌ)లో చైనాకే చెందిన జాంగ్ నెలకొల్పిన 2 నిమిషాల 05.57 సెకన్ల రికార్డును అధిగమించింది .

# ఏసియన్ గేమ్స్ చరిత్రలో కొత్త రికార్డు..

### ఎంఎంఏలో భారత్‌కు తొలి పతకం..!

ఏసియన్ గేమ్స్ మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (వీహీూ) విభాగంలో భారత క్రీడాకారిణి సుచికా తారియాల్ కొత్త చరిత్ర సృష్టించింది. సోమవారం జరిగిన మహిళల ట్రెడిషనల్ 60 కేజీల విభాగంలో సుచికా కాంస్య పతకం (దీతీశీఅఓవ వీవఋశ్రీ) సాధించింది. దాంతో ఎంఎంఏ విభాగంలో భారత్‌కు తొలి పతకాన్ని అందించిన క్రీడాకారిణిగా సుచిత నిలిచింది. ఏషియన్ గేమ్స్‌లో గతంలో ఎంఎంఏకు చోటులేదు. ఈసారే ఈ క్రీడ తొలిసారి చోటు దక్కించుకుంది. ఈ క్రీడలో మూడో స్థానంలో నిలిచిన సుచిత భారత్‌కు తొలి పతకాన్ని అందించింది. సెమీఫైనల్లో సింగపూర్‌కు చెందిన హుయ్ హూన్ టియోతో సుచికా తలపడింది. హోరాహోరీగా సాగిన ఈ పోరు అదనపు సమయంలోకి వెళ్లింది. చివరకు స్వల్ప తేడాతో సుచిక ఓటమి పాలైంది. దాంతో ఫైనల్‌కు చేరే అవకాశం కోల్పోయినా.. అప్పటికే కాంస్య పతకం ఖాయమైంది. అంతకుముందు క్వార్టర్‌ఫైనల్లో మంగోలియాకు చెందిన అల్టాన్‌చిమెగ్ బైగల్మాను 2-0తో సుచికా ఓడించింది. దాంతో ఏషియన్ గేమ్స్‌లో ఎంఎంఏలో భారత్‌కు పతకం ఖాయం చేసిన తొలి క్రీడాకారిణిగా రికార్డు సృష్టించింది. 36 ఏళ్ల సుచికా ప్రయాణం ఒక్క ఎంఎంఏకే పరిమితం కాలేదు. జాతీయస్థాయి జూడో క్రీడాకారిణిగా ఎదిగిన ఆమె 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌లో పాల్గొన్నది. 2023 ఏషియన్ గేమ్స్‌లో కురాష్‌లోనూ పోటీపడింది. ఆ తర్వాత జియూ-జిట్సులో సత్తా చాటి 2024లో ఫైటింగ్ జియూ-జిట్సు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. 2017లో ఎంఎంఏలో ప్రొఫెషనల్‌గా అరంగేట్రం చేసిన సుచికా.. జూడో, జియూ-జిట్సుపై దృష్టి పెట్టడంతో కొన్నేళ్లు ఈ క్రీడకు దూరంగా ఉన్నది. 2024లో మళ్లీ ఎంఎంఏలోకి వచ్చి 'బ్రేవ్ కంబాట్ ఫెడరేషన్' తో ఒప్పందం చేసుకుంది. గాయం వంటి అడ్డంకులను అధిగమించి తిరిగి వచ్చిన ఆమె.. ఇప్పుడు ఏషియన్ గేమ్స్‌లో భారత్‌కు చారిత్రక పతకం అందించింది. ఏషియన్ గేమ్స్‌లో ఎంఎంఏను తొలిసారి ప్రవేశపెట్టగా.. వెంటనే భారత్‌కు పతకం రావడం విశేషం. ఈ ఘనత భారత ఎంఎంఏ చరిత్రలో సుచికా తారియాల్‌కు ప్రత్యేక స్థానం కల్పించింది.



## చెన్నై సూపర్ కింగ్స్ హెడ్‌కోచ్‌గా జహీర్ ఖాన్..


**ఐపీఎల్ 2027 కోసం జట్టు కీలక నిర్ణయం**



ఐపీఎల్‌లో ప్రధాన జట్టుగా ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. జట్టు ప్రధాన కోచ్‌గా ఇండియన్ మాజీ బౌలర్ జహీర్ ఖాన్‌ను నియమించింది. రాబోయే ఐపీఎల్ 2027 సీజన్ కోసం జహీర్ ఖాన్ జట్టుకు కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ మేరకు జట్టు యాజమాన్యం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఇంతకుముందు ఈ జట్టుకు కోచ్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ వ్యవహరించారు. ఇప్పుడు ఆయన స్థానంలో జహీర్‌ను ఎంపిక చేశారు. ఇప్పటివరకు 16 ఐపీఎల్ టోర్నీలలో పాల్గొన్న సీఎస్‌కే.. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. అయితే, కొంతకాలంగా సీఎస్‌కే అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోతోంది. గతంలో ఎమ్మెస్ ధోని నాయకత్వంలో జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. చివరగా 2023లో ధోని నాయకత్వంలోనే ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకుంది. ఆ తర్వాత నుంచి జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా మారాడు. కానీ, అనుకున్న స్థాయిలో జట్టు ప్రదర్శనతో ఆకట్టుకోలేకపోయింది ఈ ఏడాది జరిగిన సీజన్‌లో సీఎస్‌కే పేలవ ప్రదర్శన చేసింది. ఆడిన 14 మ్యాచుల్లో ఆరు మ్యాచులు మాత్రమే గెలిచింది. పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. నాకౌట్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. దీంతో జట్టును వచ్చే సీజన్ కోసం మరింత బలంగా మార్చాలని యాజమాన్యం భావించింది. అందుకు తగ్గట్లే జట్టులో మార్పులు చేస్తోంది. అందుకోసమే హెడ్ కోచ్‌గా ఫ్లెమింగ్‌ను తొలగించి జహీర్ ఖాన్‌ను నియమించింది. ఐపీఎల్ 2027 సీజన్‌లో జహీర్ ఖాన్ జట్టును ఎలా నడిపిస్తాడో చూడాలి.

## అభిషేక్, వైభవ్‌పై సందీప్ పాటిల్ సంచలన వ్యాఖ్యలు..

**ఆ విషయంలో ఇంకా మెరుగుపడాలి!**




భారత క్రికెట్‌లో దూకుడైన బ్యాటింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న యువ ఆటగాళ్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీలపై మాజీ భారత ఆల్‌రౌండర్ సందీప్ పాటిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇద్దరిలోనూ అద్భుతమైన ప్రతిభ, భారీ షాట్లు ఆడే సామర్థ్యం ఉన్నాయని ప్రశంసించిన ఆయన.. విదేశీ పరిస్థితుల్లో మాత్రం తమ ఆటను మరింత మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అభిషేక్, వైభవ్ స్వదేశంలో బంతిని ఎదుర్కొనే సమయంలో ఎంతో దూకుడుగా కనిపిస్తున్నారని పాటిల్ పేర్కొన్నారు. అయితే బంతి స్వింగ్ అవుతున్నప్పుడు ఇద్దరూ కొంత ఇబ్బంది పడుతున్నట్లు కనిపించిందని చెప్పారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ పర్యటనలో ఈ విషయం స్పష్టంగా కనిపించిందని ఆయన అభిప్రాయపడ్డారు. విదేశీ పిచ్‌లపై పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్ శైలిని మార్చుకోవడం యువ ఆటగాళ్లకు చాలా ముఖ్యమని సూచించారు. జులైలో జరిగిన ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌లో అభిషేక్ శర్మ ఐదు మ్యాచ్‌లు ఆడి 131 పరుగులు చేశాడు. అదే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. మూడు మ్యాచ్‌ల్లో 42 పరుగులు చేశాడు. స్వింగ్‌కు అనుకూలంగా ఉన్న పరిస్థితుల్లో ఇద్దరి బ్యాటింగ్‌పై ప్రశ్నలు తలెత్తినప్పటికీ.. ఆ తర్వాతి మ్యాచ్‌ల్లో వారు తమ సత్తాను చాటుకున్నారు. జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ ఆకట్టుకున్నాడు. భారత్ 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకున్న సమయంలో అతడు సిరీస్‌లో అత్యుత్తమ ఆటగాడిగా నిలిచాడు. చివరి మ్యాచ్‌లోనూ అద్భుత ప్రదర్శన చేసి మ్యాచ్‌లో అత్యుత్తమ ఆటగాడి పురస్కారాన్ని అందుకున్నాడు. మరోవైపు అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అభిషేక్ శర్మ తన బ్యాటింగ్ పవర్‌ను మరోసారి చూపించాడు. భారత్ 3-0తో సిరీస్‌ను గెలుచుకున్న ఈ పోరులో చివరి మ్యాచ్‌లో కేవలం 30 బంతుల్లోనే శతకం సాధించి సంచలనం సృష్టించాడు.

అభిషేక్ నుంచి ఇలాంటి ఇన్నింగ్స్ రావడం తనకు ఆశ్చర్యం కలిగించలేదని పాటిల్ పేర్కొన్నారు. ఆధునిక క్రికెట్‌లో యువ బ్యాటర్లకు తొలి బంతి నుంచే సహజమైన దూకుడుతో ఆడే స్వేచ్ఛ లభిస్తోందని పాటిల్ అన్నారు. అభిషేక్, వైభవ్ ఆ అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకుంటున్నారని ప్రశంసించారు. ఇద్దరిలోనూ శక్తి, నైపుణ్యం, భారీ షాట్లు ఆడే సామర్థ్యం పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. అయితే విదేశీ పర్యటనల్లో పరిస్థితులు మారినప్పుడు కూడా అదే స్థాయిలో ప్రభావం చూపాలంటే తమ ఆటలో కొన్ని అంశాలను మెరుగుపర్చుకోవాల్సి ఉంటుందని పాటిల్ సూచించారు. ముఖ్యంగా స్వింగ్ అవుతున్న బంతులను సమర్థంగా ఎదుర్కొనే విషయంలో మరింత పట్టు సాధిస్తే.. ఈ ఇద్దరు యువ బ్యాటర్ల ఆట మరింత పరిపూర్ణంగా మారే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609